

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

ఆదివారం,31 ఆగస్టు 2025

8 పేజీలు


## చుట్టుముట్టిన ఉగ్ర గోదావరి -

# జల దిగ్బంధంలో గ్రామాలు





**వేలేరుపాడు,మేజర్‌న్యూస్ :** గోదావరి నది అనేకగ్రామాలను చుట్టుముట్టి భయాందోళనలు కల్గిస్తోంది. అల్పపీడనం ప్రభావంతో ఎగువన కురిసిన వర్షాలకు జలాశయాలు నిండి దిగువకు నీరు విడుదలఅవుతోంది. ఈ నేపథ్యం లో గోదావరినది ఉదృతంగా ప్రవహిస్తోంది. దీంతో గోదావరి పరివాహక ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. ముఖ్యంగా రేపాక గొమ్ము,



తాట్కూర్ గొమ్ము, రుద్రం కోట గ్రామాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని,రేపాక గొమ్ము గ్రామాన్ని ఖాళీ చేయాలని అధికారుల ముందస్తు చర్యలలో బాగంగా శుక్రవారం రాత్రి గ్రామంలో ప్రచారం చేపట్టారు. భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక 43అడుగులకు వరద చేరుకుని శనివారం ఉదయం 47 అడుగుల వద్ద నిలకడగా ప్రవహిస్తూ నెమ్మదిగా వరద తగ్గుతోంది. భద్రాచలం

- తరువాయి 2లో..

## లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే

# ఉపేక్షించేది లేదు

- స్కానింగ్ సెంటర్లపై డెకాయ్ ఆపరేషన్స్ నిర్వహించాలి
- అధికారులకు జిల్లా కలెక్టర్ నాగరాణి ఆదేశం



**భీమవరం,మేజర్‌న్యూస్:** కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన శనివారం జరిగిన జిల్లా స్థాయి మల్టీమెంబర్ అప్రోప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశంలో పిసి అండ్ పిఎన్‌డిటి యాక్ట్ అమలు,ఏ ఆర్ టి అండ్ సరోగసి యాక్ట్ అమలుపై సమీక్షించడం జరిగింది. తొలుత గత సమావేశంలో తీసుకున్న తీర్మానాలు కార్యాచరణపై చర్చించడం జరిగినది. అనంతరం జిల్లాలో పిసి అండ్ పిఎన్‌డిటి యాక్ట్ అమలు తీరులో భాగంగా స్కానింగ్ సెంటర్లు తనిఖీలు, డెకాయ్ ఆపరేషన్లు తదితర అంశాలపై చర్చించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ

- తరువాయి 2లో..

## రేవులో పంటు నిలుపుదల : తాసిల్దార్ సత్యనారాయణ

**నర్సాపురం,మేజర్‌న్యూస్:** భద్రాచలంలో గోదావరి వరద ప్రమాద స్థాయిలో ఉన్నందున మొదటి ప్రమాద హెచ్చరిక గత రాత్రి ఇవ్వడం జరిగింది. అలాగే గోదావరిలో నీటిమట్టంకూడా రసాపురం మాధవయ్య పాలెం ఫెర్రీ వద్ద ప్రమాద స్థాయిలో ప్రవహిస్తున్నం దున నరసాపురం రెవెన్యూ డివిజన్ అధికారి వారి ఆదేశాల అనుసరించి మాధవాయిపాలెం రేవులో పంటును నిలుపుదల చేసినట్లు తాసిల్దార్ ఐవివి సత్యనారాయణ తెలిపారు. శనివారం రాత్రి 8.30 గంటల నిమిషములకుపంటి ఆపవేయడం జరుగుతుంది తిరిగి వరద ఉధృతి తగ్గినా అనంతరం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు యధావిధిగా కొనసాగిస్తామని ఆయన తెలిపారు. పడవలు గాని ఎటువంటి రవాణా నిషేధమని ప్రభుత్వ ఆజ్ఞలను ఉల్లంఘించి ఎటువంటి రవాణా ఏర్పాట్లు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ తెలిపారు.

## చట్టాలు,సంక్షేమ

# కార్యక్రమాలపై అవగాహన

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి ,జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎస్పీ







**ఏలూరు,మేజర్‌న్యూస్:** సత్వర న్యాయం కోసం చట్టాలపై అవగాహనతో పాటు పేదరిక నిర్మూలన కోసం ఆమలు అవుతున్న సంక్షేమ పథకాలుపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్.శ్రీదేవి పేర్కొన్నారు. జిల్లా కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యూ మాడ్యూల్ లీగల్ సర్వీసు క్యాంపు ఆన్‌నల్సా స్కీములుపై నిర్వహించిన ఒక్కరోజు అవగాహన సదస్సును జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్.శ్రీదేవి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్.శ్రీదేవి,జిల్లాకలెక్టరు కె.వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్,బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోనెసీతారామ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్వాక్రా మహిళలకు బ్యాంకు లింకేజీ 3,103 సంఘాలకు రూ.225.17 కోట్లు, స్త్రీనిధి ద్వారా 1935 సంఘాలకు రూ 66.32 కోట్లు, ఉన్నతి స్కీము ఎస్టీ,ఎస్సీ 231 గ్రూపులకు రూ 2.28 కోట్లు,దివ్యాంగ విద్యార్థులకు 3 టచ్ ఫోన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్.శ్రీదేవి మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమ గోదావరిజిల్లాలో భీమడోలు, తాడేపల్లిగూడెం, చింతలపూడి, భీమవరం, నరసాపురం, తణుకు, తాడేపల్లిగూడెం, కొవ్వూరు,పాలకొల్లు,నిడదవోలు మండల సేవాసంస్థల సేవాకమిటీలు పనిచేస్తున్నా యనిఅన్నారు. జిల్లా లెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో వివిధ శాఖలు ద్వారా పేదరిక నిర్మూలనకు అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలు సవినయంగా వివరించారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు పౌష్టికాహారం అందించడంతో పాటు చిల్డ్రన్స్ హెూమ్స్ నిర్వహిస్తున్నామని అన్నారు. గృహ హింస గురించి పిజిఆర్‌యస్‌లో అందుతున్న ఫిర్యాదులపై కౌన్సిలింగులు నిర్వహించి ఇప్పటికే 132 కేసులు విజయవంతంగా పరిష్కరించామని తెలిపారు. నషా ముక్త భారత్ అభియాన్

- తరువాయి 2లో..

## మధ్యాహ్న భోజనం పరిశీలించిన జిల్లా కలెక్టర్

- శనివారపుపేటలో విద్యార్థులతో కలిసి భోజనం





**ఏలూరు,మేజర్ న్యూస్:** డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని స్థానిక శనివారపుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి శనివారం పరిశీలించారు. విద్యార్థులతో కలిసి ఆహారాన్ని స్వీకరించారు. విద్యార్థులతో మాట్లాడుతూ ఆహార నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. ఆహారాన్ని తీసుకునే ముందు చేతులను సబ్బుతో పరిశుభ్రంగా కడగాలని సూచించారు. విద్యార్థులు అంశాలను గ్రహించాలని అందుకు ఏకాగ్రత అవసరం అన్నారు. పాఠ్యాంశాల్లో సందేహాలు ఉంటే వెంటనే నివృత్తి చేసుకోవాలి అన్నారు. భవిష్యత్తులో ఏం కావాలను కుంటున్నారని కలెక్టర్ విద్యార్థులను ప్రశ్నించారు. ఇప్పటినుంచే ప్రణాళిక బద్ధంగా చదివికలను నెరవేర్చు కోవాలన్నారు. వీరి వెంట ఐసిడిఎస్ పిడి పి.శారద ఏలూరు తాహసిల్దార్ గాయత్రి, సిడిపిఓ పద్మావతి తదితరులు ఉన్నారు.

# పెట్రోల్ బంకులో అధికారులు తనిఖీలు





బట్టాయిగూడెం,మేజర్ న్యూస్ : బుట్టాయిగూడెం లోని శివాలయం వద్ద ఉన్న పెట్రోల్ బంకులో శనివారం అధికారులు తనిఖీలు నిర్వహించారు. పెట్రోల్‌ల్లో కల్తీ జరిగి వాహనాలు పాడైపోతున్నా యంటూ వాహనదారులు నుండి ఆరోపణలు రావడంతో అధికారులు తనిఖీలు నిర్వహించారు. మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు తనిఖీలు చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

పేపర్ టెస్టింగ్ ద్వారా పెట్రోల్ ని పరిశీలించారు. కొంత పెట్రోల్ శాంపిల్స్‌ని తీసుకొని టెస్టింగ్ కి పట్టుకెళ్లారు. ఏ ఎస్ ఓ ప్రతాప్ రెడ్డి, జంగారెడ్డిగూడెం సి ఎస్ డి టి వెంకటేశ్వర్లు, సి ఎస్ ఆర్ ఐ పద్మ తదితరులు ఉన్నారు. తనిఖీలు చేసిన కల్తీ మాటే? ఈ పెట్రోల్ బంకు ప్రారంభం నుండి కల్తీ పెట్రోల్ పోస్తున్నారంటూ వాహనదారుల నుండి ఆరోపణలు వస్తూనే ఉన్నాయి. అధికారులు కూడా తనిఖీలు చేస్తూన్న పదేపదే కల్తీ పెట్రోల్ మాటే వినిపిస్తుంది. అధికారులు పరీక్ష చేసిన తర్వాత కల్తీ జరుగుతుందా అనే సందేహాలు వాహనదారుల నుండి వ్యక్తమవుతున్నాయి.

# ఆటో యూనియన్ నేత వీరరాఘవరెడ్డి అనారోగ్యంతో మృతి





పెనుమంట్ర,మేజర్‌న్యూస్ : మండలంలోని నెగ్గిపూడి గ్రామానికి చెందిన శ్రీ వినాయక ఆటో యూనియన్ స్థాపక,గౌరవ అధ్యక్షులు తమనంపూడి వీర రాఘవరెడ్డి (57) శనివారం స్వల్ప అనారోగ్యం తో మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.మూడున్నర దశాబ్దాల కాలంగా మార్టేరు పంచ గ్రామాల పరిధిలో పాసెంజర్ మెటాడోర్ వాహనాల నుండి ఆటో వాహనాల వరకు వాటిని నడిపే కార్మికులు అందరికీ, తలలో నాల్కలా నిలిచి, ఎందరికో అండ దండలు అందించిన వీర రాఘవ రెడ్డి మృతి కి పలువురు కార్మికులు నివాళులు తెలిపారు. ఆటో యూనియన్ అధ్యక్షులు నెల్లి రాజేష్, మధర్ తెరిస్సా హెల్పింగ్ అసోసియేషన్ స్థాపకులు డాక్టర్ సాక రాజు,కోటా శేఖర్, జె. చిన్నా,కలగట వెంకటేశ్వరరావు,గాంధీ.చంటి. పైపూరి రవి. పెదపాటి సురేష్ బాబు. పమ్మి సుధాకర్ .పిల్లి రాజ్ కుమార్.తదితరులు సంతాపం తెలిపారు.

# జ్యోతులనెహ్రూ ఫౌండేషన్ ద్వారా
# దివ్యాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** స్థానిక రావులమ్మ నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ 20 మూడు చక్రాల ట్రై సైకిల్ లు దివ్యాంగులకు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ప్రతి దివ్యాంగుడు ని పేరుపేరునా పలకరించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ సహకారంతో దివ్యాంగులకు 100 సైకిళ్లు పంపిణీ చేయాలని ఈరోజు 20 మంది దివ్యాంగులకు అందజేశామని మిగతా వాటిని అంచలంచలుగా వారికి అందజేయడం జరుగుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకునే పెన్షన్లన్నీ పెంచడం జరిగిందని గత ప్రభుత్వ ఫేక్ సర్టిఫికెట్లతో వికలాంగ పెన్షన్ తీసుకుంటున్న వారిని తొలగించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని కానీ అర్హులైన వారికి కూడా నష్టం జరుగుతుందని ఈ నెల వరకు నోటీసు ఇచ్చిన వారందరికీ పెన్షన్లు అందజేసి తరువాత అనర్హులను తొలగించే చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర, జీను మణిబాబు, కొత్త కొండబాబు, అడబాల భాస్కరరావు, పోతుల మోహనరావు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, నీలం శ్రీను, పాలచర్ల నాగేంద్ర చౌదరి, రేఖ బుల్లి రాజు, పిలా మహేష్, రాయి సాయి, బద్ది సురేష్, కుంచే తాతాజీ, సాంబత్తుల చంద్రశేఖర్, నండ్ల చిరంజీవి, గెద్దాడ సత్యవేణి, వల్లెపు అన్నవరం, అప్పన వీరబాబు, దివ్యాంగుల నాయకులు అప్పన్న పెద కాపు తదితరులు పాల్గొన్నారు.





# సిపిఎం సీనియర్ సభ్యురాలు గారపాటి విమలమ్మ మృతి

**ఏలూరు,మేజర్ న్యూస్ :** గారపాటి విమలమ్మ (89) వృద్ధాప్యం,అనారోగ్యం కారణంగా శనివారం ఉదయం ఏలూరులో స్వగృహంనందు తుదిశ్వాస విడిచారు.ఆమె భౌతిక దేహాన్ని వైద్య విద్యార్థులు పరిశోధన కోసం అశ్రం వైద్యకళాశాలకు సాయంత్రం 5 గంటల సమయంలో అందజేశారు. ఆమె భర్త గారపాటి తాతన్న గతంలోనే మరణించారు. వారికి ఇద్దరు కుమారులు ఉన్నారు. ఉమ్మడి రాష్ట్ర శాసనసభలో ఏలూరు నుండి సిపిఐ పక్షాన ప్రజావాణి వినిపించిన అమరులు కామ్రేడ్ గారపాటి సత్యనారాయణ సోదరుడు తాతన్న. అలాగేనూజివీడు,ఆగిరిపల్లికి చెందిన ప్రముఖ కమ్యూనిస్టు పాతూరి వెంకటేశ్వరరావుకి స్వయానా సోదరి.ఈమె విద్యారంగంలో ప్రాథమిక పాఠశాలల్లో సుదీర్ఘకాలం ఉపాధ్యాయురాలిగా సేవలు అందించారు. ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో చీలిక నుండి సిపిఎంలో మహిళా ఉద్యమం ఐద్వాలో ఉపాధ్యాయ ఉద్యమం యూటిఎఫ్లో కీలక పాత్ర పోషించారు. విమలమ్మ జీవిత వివరాలు ఈమె 1937 జూన్ 28న కృష్ణాజిల్లా గుడివాడ తాలూకా నందివాడ మండలం పెదలింగాల గ్రామంలో జన్మించారు. కాగా ఆమె మృత దేహాన్ని ఎన్ ఆర్ పేట విమల స్వగృహం నుండి అంతిమ యాత్ర ఫైర్ స్టేషన్ నుండి పాత బస్టాండ్ మీదుగా ఆశ్రమ హాస్పిటల్ వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వసంత మహల్ సెంటర్ వద్ద మహిళా సంఘం కార్యకర్తల పెద్ద సంఖ్యలో ఆమెకు నివాళులర్పించారు జోహార్లు అర్పిస్తూ పెద్దపెట్టున నినాదాలు చేశారు రాష్ట్ర నాయకురాలు శ్రీదేవి సిఐటియు నాయకురాలు ఎం నాగమణి జిల్లా నాయకులు పలువురు నివాళులర్పించారుసిపిఎం శ్రేణులు అభిమానులు ఘనంగా విప్లవ జేజేలు తెలిపారు.సిపిఐ జిల్లా కార్యదర్శి కృష్ణ చైతన్య ఏఐటీయూసీ నాయుకులు శ్రీనివాస డాంగే కడుపు కన్నయ్యసిపిఎం జిల్లా నాయుకులు డిఎన్‌విడి ప్రసాద్ ఆర్ లింగరాజు,కె శ్రీనివాస్ ఎం నాగమణి,పీవి రామకృష్ణ నగర కార్యదర్శి పంపన రవి కుమార్ నగర నాయుకులు వై ఎస్ కనకారావు జె గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరులో సుందరకాండ చిత్రం యూనిట్ సందడి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరులోని సత్యనారాయణ థియేటర్ ప్రేక్షకులతో అలరించిన హీరో నారా రోహిత్. సుందరకాండ చిత్ర బృందం ఏలూరు సందర్శించారు. హీరోయిన్, నిర్మాత, డైరెక్టర్ కూడా పాల్గొని ప్రేక్షకులను అలరించారు.

## చుట్టుముట్టిన ఉగ్ర గోదావరి - జల దిగ్బంధంలో గ్రామాలు

**మొదటిపేజి తరువాయి**

వద్ద 48అడుగులకు నీటిమట్టం చేరుకున్నట్లయితే రెండవ ప్రమాద హెచ్చరిక జారీ అవుతుంది.మూడు రోజుల నుండి అనేక గ్రామాలు జలదిగ్బంధంలో ఉన్నాయి. సుమారు 25గ్రామాల మధ్య సంబంధాలు తెగిపోయాయి.రాకపోకలు స్తంభించాయి. ఎడవల్లి ఎద్దువాగు లోలెవెల్ వంతెన నీట మునిగింది,రుద్రంకోట,వేలేరుపాడు రాకపోకలు నిలిచిపోయాయి,అలాగే రేపాక గొమ్ము రహదారిపై నీరు చేరింది. పటమట మెట్ట,చిగురు మామిడి, బోల్ల పల్లి,కొత్తూరు తదితర గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి.జిల్లా యంత్రాంగం పర్యవేక్షణలో డివిజన్,మండల స్థాయి అధికారులు ముంపు గ్రామాలకు చేరుకుని సహాయకచర్యలు చేపడుతున్నారు. ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు ఫైర్‌సిబ్బంది వరద ప్రాంతాలకు చేరుకున్నాయి.గోదావరి నీటి మట్టం ఆదివారం మరింతగా తగ్గుమొఖం పట్టవచ్చని సీడబ్ల్యుసి అధికారులు అంచనా వేస్తున్నారు.వారం వ్యవధిలో రెండు దఫాలుగా వరద పోటెత్తి ఏజెన్సీ వాసుల కంటి మీది కునుకు లేకుండా చేస్తోంది.

## లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే ఉపేక్షించేది లేదు

**మొదటిపేజి తరువాయి**

జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించరాదని, తనిఖీల్లో పట్టుబడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సమాజంలో స్త్రీ, పురుష బేధం ఉండకూడదని, అన్నిరంగాల్లో స్త్రీలు ముందంజలోఉంటున్నా రన్న విషయాన్ని గుర్తుంచుకోవాల న్నారు. జిల్లాలోని 161 స్కానింగ్ సెంటర్లను ప్రతి మూడు నెలలకు ఒకసారి పూర్తి స్థాయిలో తనిఖీ చేయాలన్నారు. అలాగే ఏ విధమైన అనారోగ్య కారణాలు లేకుండా రెండవ కాన్పు, ఇద్దరు ఆడపిల్లలు ఉండి మూడవ కాన్పు అబార్షన్ చేయించుకున్న వారి జాబితాను క్రోడీకరిం చి విపులంగా సమీక్షించాలన్నారు.ఎట్టిపరిస్థితుల్లో అకారణ అబార్షన్లు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న 4 స్కానింగ్ సెంటర్లు,4 స్కానింగ్ సెంటర్లు పునరుద్ధరణ,6 స్కానింగ్ సెంటర్లు మార్పులు,1 స్కానింగ్ సెంటర్ రద్దుపై చర్చించి ఆమోదించడం జరిగింది.ఎ.ఆర్.టి లెవెల్ వన్‌కు దరఖాస్తు చేసుకున్న రెండు సంస్థలకు అనుమతులు పై చర్చించడం జరిగినది.భీమవరం డివిజన్లో ఎనిమిది ప్రభుత్వ, 72 ప్రైవేటు మొత్తం 80 స్కానింగ్ సెంటర్లు, నరసాపురం డివిజన్లో 12 ప్రభుత్వ, 69 ప్రైవేటు మొత్తం 81 స్కానింగ్ సెంటర్లు ఉన్నాయన్నారు. జిల్లాలో జూలై నెలలో 10 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.గీతా బాయి, ఫాగ్జీ ప్రతినిధి డాక్టర్ నరసవాణి, చైర్మన్ ఎంవీఎస్ భద్రిరాజు, పాల్గొన్నారు.

## చట్టాలు,సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన

**మొదటిపేజి తరువాయి**

టోల్ ఫ్రీ నెంబరు 14446 లేదా ఈగల్ టోల్ ఫ్రీ నెంబరు 1972 కు ఫిర్యాదులు అందించ వచ్చునని అన్నారు.జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన సేవలు అందిం చడం ద్వారా వారిలో విశ్వాసం పెంపొందించవచ్చని అన్నారు. డ్రగ్స్ నియంత్రణకు ఇప్పటికే పాఠశాలలు, కళాశాలలు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, పాఠశాలలు కళాశాలలో 877 ఈగల్ క్లబ్లను ఏర్పాటు చేశామన్నారు. **- స్టాల్స్ సందర్శన -** వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై వివిధ రకాల స్టాల్స్‌ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్.శ్రీదేవి, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ సంయుక్తంగా ప్రారంభించి, పరిశీలిం చారు. ముందుగా ఐసిడియస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు.ఈ కార్యక్రమంలో ఇతర న్యాయమూర్తులు,జిల్లా డిఆర్డిఏ పిడి ఆర్.విజయ రాజు,ప్రముఖ సీనియర్ న్యాయవాది కానాల రామకృష్ణా రావు,వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, న్యాయవాదులు,స్థానికప్రజలు, మహిళలు, విద్యార్థిని,విద్యార్థులు,జిల్లా కోర్టు ఉద్యోగులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రాంతాల్లో పర్యటించిన వైసిపి నేతలు





**యలమంచిలి,మేజర్‌న్యూస్ :** వశిష్ట గోదావరి నదికి వరద ఉధృతి పెరగడంతో ముంపునకు గురైన మండలంలోని కనకాయలంక గ్రామంలో శనివారం వైసీపీ నేతలు పర్యటించారు. ఈ సందర్భంగా వైయస్సార్సీపి పాలకొల్లు నియోజకవర్గ ఇంచార్జి ఇంచార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) మాట్లాడుతూ ఈ ప్రాంతంలో దాదాపు గత పది రోజుల నుంచి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పశువులకు దానా అందించే పరిస్థితి లేకపోవడంతో రైతులు విచారం చెందుతున్నారన్నారు. పశువులకు వెంటనే ప్రభుత్వం దానా అందజేయాలని, వరద ముంపు బాధితులకు కనీస వసతులు కల్పించిప్రజలను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ముంపు బాధితుల పిల్లలకు పాల ప్యాకెట్లుసరఫరా చేసి పారిశుధ్య చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.తొలుత కనకాయలంక కాజ్ వే మీదుగా వైసి బృందం పడవ ప్రయాణం చేసి ప్రజా సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ మండలఅధ్యక్షులు ఉచ్చుల స్టాలిన్ బాబు,ఇనుకొండ రవికుమార్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాసరావు, గుడాల సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## జనరల్, గీత కులాలకు 10 బార్లు కేటాయింపు

– లాటరీ తీసి కేటాయించిన జిల్లా కలెక్టర్

– ప్రభుత్వానికి రు.4.30 కోట్లు ఆదాయం



**ఏలూరు,,మేజర్ న్యూస్:** 2025 – 28 సంవత్సర కాలానికి జనరల్ గీత కులాలకు రిజర్వ్ చేసిన మద్యం బార్లకు శనివారం స్థానిక కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి లాటరీ తీసి పేర్లను ప్రకటించడం జరిగింది. జిల్లా నందు నూతన బార్ పాలసీ 2025–28 భాగంగా ప్రభుత్వం వారు కేటాయించిన ఓపెన్ కేటగిరీలో 18 బార్లు ,రిజర్వ్ కేటగిరీ కింద గీత కులాలకు రెండు బార్లు మొత్తం 20 బార్లకు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయగా,పది బార్లకు మాత్రమే 4 మించి ఎక్కువ 52 దరఖాస్తులు రావడం జరిగింది. మిగిలిన బార్లకు ప్రభుత్వ మార్గదర్శ మేరకు దరఖాస్తులు ఎనిమిది ఓపెన్ క్యాటగిరి బార్లు ,రిజర్వ్ కేటగిరి కింద గీత కులాలకు రెండు బార్లకు మొత్తం పది బార్లకు దరఖాస్తులు అందాయి.ఈ మేరకు సంబంధిత బార్ల కేటాయింపుకు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆధ్వర్యంలో లాటరీ నిర్వహించి తద్వారా బార్లను కేటాయించారు. ఈ సందర్భంగా లాటరీ ద్వారా ప్రభుత్వం వారికి రు.4.30 కోట్లు ఆదాయం సమకూరింది.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ బి.శ్రీలత,జిల్లా మధ్య నిషేధ,అబార్కిఅధికారి ఏ.ఆవులయ్య, ఏలూరు ఎక్సైజ్ సీఐలు, ఏలూరు, నూజివీడు, జంగారెడ్డిగూడెం, చింతలపూడి, కైకలూరు ఈ ఎస్ టి ఎఫ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐలు బార్లకు దరఖాస్తు చేసిన 52 మంది అభ్యర్థులు హాజరయ్యారు.

## పత్తి పై సుంకం తగ్గింపు జీఓ మోసపూరితం



**వేలేరుపాడు,మేజర్ న్యూస్ :** పత్తి దిగుబడి పై సుంకం తగ్గింపు జీఓ మోసపూరితమని సీపీఐ మాస్ లైన్ ప్రజా పంథా జిల్లా కార్యదర్శి ఎస్కే గౌస్ అన్నారు.శనివారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ విదేశాల నుండి దిగుబడి చేసుకొనే పత్తి పై 11 శాతం సుంకం తగ్గింపు తగ్గించి పత్తి పంట కు కనీస మద్దతు ధర ప్రకటించక అనేక మంది పత్తి రైతులు ఆత్మహత్యలకు పూనుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.మోడీ ప్రభుత్వం పత్తి రైతులను మోసం చేస్తోందన్నారు. సెప్టెంబర్ 1,2,3 తేదీలలో గ్రామాలలో సమావేశాలు నిర్వహించి పత్తి రైతులకు జరిగే అన్యాయాలను ఎండగడతామని పేర్కొన్నారు.ఈసమావేశంలో జిల్లానాయకులు సిరికొండ రామారావు,ముత్యాలరావు, భాస్కర్, లక్ష్మయ్య,ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లి ధరలు ఎందుకు తగ్గాయి ?





**– హోల్ సేల్ మార్కెట్ ఆకస్మికంగా సందర్శించిన జేసి రాహుల్**


**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** బ్రహ్మానంద రెడ్డి హోల్ సేల్ మార్కెట్ ను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈసందర్భంగా కర్నూలు నుండి వచ్చిన ఉల్లిపాయలను పరిశీలించారు. కర్నూలులో రైతులు పండిస్తున్న ఉల్లిపాయకు కనీసం మద్దతు ధర రాకపోవడంతో మద్దతు ధర కల్పించాలని రైతులు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా బ్రహ్మానందం రెడ్డి హోల్ సేల్ మార్కెట్‌ను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్‌రెడ్డి ఆకస్మికంగా సందర్శించి వ్యాపారస్తులు, రైతులతో మాట్లాడారు. కర్నూలు నుండి వచ్చిన ఉల్లిపాయలకు ఎందు కారణంగా ధర తక్కువగా ఉంది, రైతులకు ఎందుకు గిట్టుబాటు ధర రావడం లేదు అని పలు విషయాలను వ్యాపారస్తులను, రైతులను జాయింట్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కర్నూలు ఉల్లి రైతులకు కనీస మద్దతు ధర వచ్చేలా చూడాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. కర్నూలు నుండి వచ్చిన ఉల్లిపాయలను రైతు బజార్లో అమ్మే విధంగా ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఆర్డీఓ కతీఫ్ కౌశల్ భానో, మార్కెటింగ్ డిప్యూటీ డైరెక్టర్ పి.పాపారావు, జిల్లా మార్కెటింగ్ ఏడి కె.సునీల్ కుమార్, తహసిల్దార్ ఎం.సునీల్ కుమార్, బ్రహ్మానంద రెడ్డి రైతు మార్కెట్ సెక్రటరీ గౌతు భాషా, పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఈవిఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి



**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రమైన ఏలూరు కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల గోడౌన్‌ను శనివారం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తనిఖీ చేశారు. ఈవిఎం గోడౌన్ వద్ద సిసి కెమేరాలతో చేసిన భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం పరిశీలన రిజిస్టర్‌లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎం గోడౌన్ తనిఖిలో భాగంగా ఈవిఎం గోడౌన్‌కు వేసిన భద్రతా సీళ్లు, సిసి కెమెరాలు పనితీరు, అగ్నిమాపక దళ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవిఎం గోడౌన్ కు పటిష్ట భద్రత కల్పించామన్నారు. ఎప్పటికప్పుడు గౌడౌన్ క్షుణంగా తనిఖీ చేసి ఎన్నికల సంఘానికి నివేదిక పంపిస్తున్నామని తెలిపారు.ఈవిఎం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు.జిల్లా కలెక్టర్ వెంట జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు,కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ చల్లన్న దొర, ఇతర సిబ్బంది ఉన్నారు.

## సిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో అన్న సమారాధన



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని సిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో వినాయకుని మండపం వద్ద శనివారం గౌడ్ సంఘం సిద్ధి వినాయక యూత్ గ్రామస్తుల సహకారంతో అన్న సమారాధన నిర్వహించారు. వినాయక చవితి వేడుకలలో 4 రోజు. స్వామి వారికి తనికెళ్ళ రామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ అన్నదాన కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. సోమవారం స్వామివారి ఊరేగింపు మేళ తాళాలతో గ్రామంలో పురవీధులలో ఊరేగింపు నిర్వహిస్తామని సిద్ధి వినాయక యూత్ సభ్యులు తెలిపారు.

## నేడు విశ్వబ్రాహ్మణ కార్పోరేషన్ చైర్మన్ ఏలూరు రాక

– వైశ్వకర్మణ ఆదర్శ దంపతులుగా పుల్లూరి దంపతులకు ధర్మపీఠం సన్మానం



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ ధర్మపీఠం ద్వితీయ వార్షికోత్సవం స్థానిక వైశ్వకర్మణ విజ్ఞాన వేదిక,శివశ్రీ నిలయం నందు 31వ తేది ఆదివారం ఉదయం నుండి జరుగుతుందని ఆహ్వానితులు హాజరు కావాల్సిందిగా ప్రధాన సంచాలకులు అప్పలభక్తుల శివకేశవరావు ( శివశ్రీ) కోరారు. ఆంధ్రప్రదేశ్ లో విశ్వబ్రాహ్మణ ధర్మపీఠం పునః నిర్మాణం చేశి రెండుసంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఏర్పాటుచేసిన ఈకార్యక్రమానికి సభాపతి ఆచార్య చంద్రపాటి నాగ వరప్రసాదరావు అధ్యక్షత వహిస్తారని, విశిష్ట అతిధిగా ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ అభివృద్ధి సంక్షేమ కార్పొరేషన్ చైర్పర్సన్ కమ్మరి పార్వతమ్మ హాజరవుతారని తెలిపారు. వైశ్వకర్మణ ఆదర్శ దంపతులుగా పుల్లూరి సోమశేఖర్ దంపతులను సన్మానించ నున్నట్లు పేర్కొన్నారు.

ఈకార్యక్రమానికి విశ్వకర్మే విశ్వం సంస్థ ఫౌండర్ పెంటా శ్రీనివాసాచార్యులు హైదరాబాద్ .ధర్మపీఠం కార్యవర్గం హాజరవుతారని వివరించారు.

# వేధింపులు ఎదురైతే చిన్నారులు,విద్యార్థులు ధైర్యంగా ఎదుర్కోవాలి






**– తక్షణమే పెద్దలకు తెలియజేసి సహాయం పొందాలి : జిల్లా కలెక్టర్**

**ఏలూరు,మేజర్‌న్యూస్:** కిశోరి వికాసం 2.ఓ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్‌వారి ఆదేశాల మేరకు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పాఠశాలలు కళాశాలలో విద్యార్ధులకు విస్తృత స్థాయిలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించబడుచున్నాయి, ప్రతిశనివారం ప్రత్యేక అంశాలపై యువ,సఖి గ్రూపులకు మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమశాఖ ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టటం జరుగుతున్నది. ఈ కార్యక్రమాలలో భాగంగా స్థానిక శనివారపుపేట జడ్పీ హై స్కూల్ లో జరిగిన కిశోరి వికాశం2.ఓ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులు,విద్యార్ధులు ఎలాంటి వేధింపులు ఎదురైనా, తక్షణమే ధైర్యంగా పెద్దలకు తెలియజేసి సహాయం పొందాలన్నారు. పోక్సో యాక్ట్ ప్రాముఖ్యత, పిల్లలలకు లభించే చట్టపరమైన రక్షణ,అలాగే గుడ్ టచ్,బ్యాడ్ టచ్ గుర్తించే విధానం గురించి వివరించారు.చిన్నారులు,విద్యార్ధులుఎలాంటి వేధింపులు ఎదురైనా,తక్షణమే ధైర్యంగా, పెద్దలకు తెలియ చెయ్యాలని, సహాయం పొందాలని విద్యార్ధులకు యువ,సఖి(గ్రూప్స్) అర్ధంఅయ్యే విధంగా విస్తృతమైన అవగాహనకల్పించారు.ఒకవేళ ఎప్పుడైనా అనుకోకుండా ఆపద వస్తే,ఆపద నుండి ఎలా బయటపడాలో అవగాహన కల్పిస్తూ హెల్ప్ లైన్ నెంబర్లు అయిన చైల్డ్ హెల్ప్ లైన్ (1098), విమెన్ హెల్ప్ లైన్ (181) మరియు ఎమర్జన్సీ హెల్ప్ లైన్ 112,1972 నెంబర్లపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఐ.సి.డి.యస్. పిడి పి.శారద, నోడల్ ఆఫీసర్ ఇ.తులసి, ఏలూరు సి.డి.పి.ఓ. ఎ.పద్మావతి, డి.సి.పి.ఓ.,సి.హెచ్.సూర్యచక్రవేణి,పాఠశాల ప్రధానోపా ధ్యాయులు, పోలీసు, విద్యాశాఖ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల కోసం కట్టుదిట్టమైన చర్యలు

**– మండల టీడీపీ అధ్యక్షుడు వేణు**



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్ :** రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టిందని,బ్లాక్ మార్కెట్లో ఎరువుల విక్రయాలను సహించబోమని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నక్కనబోయిన వేణు తెలిపారు.రాష్ట్ర గృహ నిర్మాణ,సమాచార,పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశాల మేరకు ఇకపై రైతన్నలు ఎరువుల కోసం రైతు సేవ కేంద్రాలు, సహకార సొసైటీల ద్వారా రైతులు ప్రభుత్వ నిర్ణయించిన ధరలకే యూరియా, డిఏపి వంటి ఎరువుల బస్తాలను పొందగలరని స్పష్టం చేశారు.రైతన్నలు పొలం పాస్ పుస్తకం, ఆధార్ కార్డుతో ఎరువుల షాపుల ద్వారా తమ అవసరానికి అనుగుణంగా ఎరువులను సులభంగా తీసుకోవచ్చని వేణు తెలిపారు.

ఈ చర్యల ద్వారా రైతులకు ఎరువులు ఎం ఆర్ పి ధరలకు అందడంతో పాటు బ్లాక్ మార్కెట్ దందాలకు అడ్డుకట్ట పడుతుందని అన్నారు.రైతన్నల ప్రయోజనం కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటామని,ఎరువుల కొరత లేకుండా ప్రతి రైతుకు అవసరమైన మేరకు ఎరువులుఅందేలా మంత్రి పార్ధసారథి కృషి చేస్తున్నారని వేణు పేర్కొన్నారు.

# మునిపల్లె రాజు తెలుగు సాహిత్యం





**– భవిష్యత్తు తరానికి ఆదర్శప్రాయం**

**పెనుగొండ,మేజర్‌న్యూస్:** స్థానిక ఎస్వీకేపీ డాక్టర్ కె.ఎస్.రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల(అటానమస్) ఆధ్వర్యంలో కేంద్ర సాహిత్య అకాడమీ వారి సౌజన్యంతో తెలుగు విభాగం జాతీయ సదస్సును ప్రతిష్టాత్మకంగా కథకుడు,కవి అయిన మునిపల్లి రాజు శతజయంతి ఉత్సవం ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.వి.అప్పారావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర సాహిత్య అకాడమీ వారు ఈసదస్సును తమ కళాశాలలో ఏర్పాటు చేయడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ సదస్సులో ముఖ్య అతిథి కళాశాల అధ్యక్షులు టి.నాగిరెడ్డి ప్రారంభ ఉపన్యాసంలో మునిపల్లి రాజు జన్మస్థలం విశిష్టత వారి కవితలు తదితర ముఖ్యాంశాలు ప్రస్తావించారు. ముఖ్య అతిథి మునిపల్లి రాజు కుమార్తె కె.లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ తన తండ్రి శతజయంతి ఉత్సవం పుణ్యక్షేత్ర ప్రదేశమైన పెనుగొండలో జరగటం ఆనందదాయకమని ఏనాడో చేసుకున్న పూర్వజన్మ సుకృతం అని కళాశాల యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ప్రారంభ ఉపన్యాసకులుగా సంచాలకులు,తెలుగు సాహితీ అకాడమీ సలహా మండలిలో ముఖ్య పాత్ర పోషిస్తున్న మృణాళిని మాట్లాడుతూ మునిపల్లె రాజు కథలు వారి రచనలు తరువాత తరం వారికి ఆదర్శ దాయకమని పాఠ్యాంశాల బోధనలో ఒక అంశంగా చేర్చాలని వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కీలక ఉపన్యాసకులు ఐ.ఏ.ఎస్ అధికారి ,ప్రసిద్ధ తెలుగు రచయిత అయిన వాడ్రేవు చిన వీరభద్రుడు మాట్లాడుతూ మునిపల్లె రాజు మానవీయ కవియని, ఆత్మదర్శనం ఆయన రచనల్లో కనిపిస్తుందని వ్యాఖ్యానించారు.ఈ సమావేశంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కలిదిండి రామచంద్ర రాజు,సదస్సు కన్వీనర్ రంకిరెడ్డి రామ్మోహన్ రావు, ఎన్డివి వరప్రసాద్, కళాశాల యాజమాన్యం ,ప్రిన్సిపాల్ అతిథులను ఘనంగా సత్కరించారు.అనంతరం అనంతరం తెలుగు విభాగ అధ్యాపకులు కర్ని సురేష్ ,సుబ్బారావు వందన సమర్పణ చేశారు.

## ఉద్యోగ విరమణ చేసే వారి జీవితాలు ఆదర్శనీయం




**ఏలూరు,మేజర్ న్యూస్ :** పోలీసు విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేసే వారి జీవితాలు మిగిలిన సిబ్బందికి ఆదర్శమని జిల్లా అదనపు ఎస్పీ నక్క సూర్యచంద్రరావు తెలిపారు ఏలూరు జిల్లాలో ఎస్సైగా పనిచేస్తున్న మీర్జా అలీ హుస్సేన్ ఏఎస్ఐగా పనిచేస్తున్న ఎల్ చంద్రశేఖర్లు శనివారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ వీరిని ఘనంగా సత్కరించారు.

## రాజ్యాంగాన్ని 2 సంవత్సరాలలో పూర్తి చేసిన అంబేద్కర్



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఎస్‌సిఆర్‌పిఎస్ అండ్ ఎఐఎవైఎస్ రాష్ట్ర కార్యాలయం నందు భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ ఏర్పడిన రోజున పురస్కరించుకుని ఏఐఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మెండెం సంతోష్ కుమార్ అధ్యక్షతన భారత రాజ్యాంగ సామాజిక న్యాయం ఆంశంపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డాక్టర్ సంతోష్ మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ముసాయిదా కమిటీ చైర్మన్‌గా అలాగే కమిటీ మెంబర్లకు కే అల్లాడి కృష్ణస్వామి అయ్యర్ 2 కెఎం మున్షి 3ఎన్ మాధవరావు 4డిపి కైతన్ 5 ఎన్ గోపాల్ స్వామి అయ్యంగార్ 6 టిటి కృష్ణమాచారి 7 సయ్యద్ మహమ్మద్ సదుల్లా వారిచే ఆనాడు కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది భారత రాజ్యాంగాన్ని రెండు సంవత్సరాల 11 నెల 18 రోజులలో పూర్తి చేయడం జరిగింది. ఈ కమిటీ రాజ్యాంగం భారం అంతా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ డ్రాఫ్ట్ చేసినట్టు రాజ్యాంగ పరిషత్తులో భారత రాజ్యాంగం పరిషత్ సభ్యులు మాట్లాడటం జరిగింది రాజ్యాంగ పరిషత్ సభ్యులుఅడిగినా ప్రతి ప్రశ్నకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమాధానం చెప్పడం జరిగిందన్నారు.ఈ దేశంలో ఉన్న సుమారు 140 కోట్ల జనాభా భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తూ తమ సమాజ నిర్మాణం కొరకు కృషి చేయాలని కొనియాడారు ఈ కార్యక్రమంలో నూక పియి కార్తీక్ స్వరూప పెరియార్ తదితరులు పాల్గొన్నారు.

## ముంపు ప్రాంతాల ప్రజలకు నిత్యావసర సరుకులు, కాయగూరలు అందజేత



**కుక్కునూరు,వేలేరుపాడు, మేజర్ న్యూస్ :** గోదావరి వరద కారణంగా ముంపునకు గురైన కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని పలు గ్రామాలలోని ప్రజలకు నిత్యావసర సరుకులు, కాయగూరలను శనివారం అధికారులు అందించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వేలేరుపాడు మండలంలో 7 వేల 912 కేజీలు, కుక్కునూరు మండలంలోని ప్రజలకు 2 వేల 14 కేజీలు, కాయగూరలను పంపిణీ చేయడం జరిగిందని జంగారెడ్డిగూడెం ఆర్డీఓ రమణ తెలియజేసారు. వేలేరుపాడు మండలంలో 24నివాసిత గ్రామాలలోని 2511 కుటుంబాలకు 2 వేల 544 కేజీల ఉల్లిపాయలు,2వేల 610 కేజీల బంగాళాదుంపలు, 1018 కేజీల దోసకాయలు, 525 కేజీల పచ్చిమిర్చి, 1215 కేజీల టమాటాలు పంపిణీ చేశామన్నారు. కుక్కు నూరు మండలంలో 4 నివాసిత ప్రాంతాలలోని 563 కుటుంబాలకు 272 కేజీల దోసకాయలు, 574 కేజీల ఉల్లిపాయలు, 580 కేజీలబంగాళాదుంపలు, 291 కేజీల పచ్చిమిర్చి,297కేజీల టమాటాలను పంపిణీ చేశామన్నారు. కాయగూరలు, నిత్యావసర సరుకులను బోట్లలో ఆయా గ్రామాలకు తీసుకువెళ్లి,ప్రతీ ఇంటికి అందించడం జరిగిందన్నారు.పంపిణీ కార్యక్రమంలో వేలేరుపాడు, కుక్కునూరు ప్రత్యేక అధికారులుగా నియమించబడిన తహసీల్దార్లు స్లీవ జోజి,రమేష్ బాబు,రాష్ట్ర విపత్తు నివారణ దళం,పోలీసు సిబ్బంది, స్థానిక వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారని ఆర్డీఓ రమణ తెలియజేసారు.

# సంచార జాతులను గాలికి వదిలేసిన కూటమి ప్రభుత్వం





**– మండలి చైర్మన్ మోషేన్ రాజు,కారుమూరి,ముదునూరి,పెంద్ర వీరన్న**

**భీమవరం,మేజర్ న్యూస్ :** ఈ నెల 31వ తేదీన భారతదేశ విముక్తి సంచార జాతుల 73వ స్వతంత్ర దినోత్సవ వేడుక సందర్భంగా, ఆ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పెంద్ర వీరన్న అధ్యక్షతన శనివారం భీమవరం వీరమ్మ పార్కు దగ్గర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కార్యాలయంలో ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలకు సంబంధించిన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిధి శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు మాట్లాడుతూ స్వతంత్రం వచ్చిన తర్వాత కూడా ఐదు సంవత్సరాలు పాటు సంచార జాతులను నేరస్తులుగానే కొనసాగించారని, 1952 అనంతశయన అయ్యంగార్ ఇచ్చిన రిపోర్టు మేరకు ఆగస్టు 31 1952వ సంవత్సరంలో ఈ జాతులను విముక్తి జాతులుగా గుర్తించారని కానీ నేటికీ ఈ జాతులకు రిజర్వేషన్ ఫలాలు ఒక్క శాతం కూడా అందడం లేదని, ఆయన అన్నారు. మాజీమంత్రి కారుమూరి నాగేశ్వరావు మాట్లాడుతూ భారతదేశంలోనే సంచార జాతులను గుర్తించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని,ఆయన అధికారంలో ఉండగా ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసి రాజకీయ గుర్తింపుతో పాటుగా అనేక సంక్షేమ పథకాల ద్వారా ఈ జాతులను అభివృద్ధి పథంలో తీసుకెళ్లారని అన్నారు, మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ వైసిపి పార్టీ జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాద్ రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నేటికీ 14 నెలలు గడిచిన సంచార జాతులను గుర్తించిన చరిత్ర లేదని, అధికారంలోకి రావడం కోసం సంచార జాతులను కూడా అబద్ధపు హామీల ద్వారా మోసం చేశారని కానీ నేటికీ కూడా ఒక్క హామీని నెరవేర్చలేదని ఆయన విమర్శించారు,సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు పెంద్ర వీరన్న మాట్లాడుతూ బ్రిటిష్ వ్యవస్థలో మాకు అన్యాయం జరిగిందని, భారతదేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత కూడా ఈ జాతులకు పూర్తి అన్యాయం జరిగిందని , ఉమ్మడి రాష్ట్రం ఏర్పడిన మొట్టమొదటిసారిగా 26 కులాలను షెడ్యూలు తెగల జాబితాలో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేంద్ర ప్రభుత్వానికి పంపించారని కేంద్ర ప్రభుత్వం పట్టించుకున్న దాఖలా లేవని తెలిపారు. అనంతరం 1968లో అనంతరామన్ కమిషన్ ఆధారంగా మా జాతులను బీసీలుగా చేర్చి పూర్తిగా అన్యాయాన్ని గురి చేశారని కానీ మా జాతుల రిజర్వేషన్ గురించి ఇంతవరకు ఏ ఒక్కరు కూడా మాట్లాడలేదని అన్నారు.ఈ కార్యక్రమంలో నరసాపురం వైసిపి పార్లమెంటు ఇంచార్జ్ గూడూరు ఉమాబాల,భీమవరం నియోజకవర్గ ఇన్చార్జ్ చినమిల్లి రాయుడు, బీసీ నాయకులు వేంద్ర వెంకట స్వామి ,దళిత సంఘాల జేఏసీ నాయకులు జోసెఫ్,సంఘ గౌరవ సలహాదారు గంట వెంకన్న,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లా రామయ్య, జిల్లా అధ్యక్షులు చుండూరి మునలయ్య, గిరిజన సంఘం నాయకులు సాల శ్రీను, షేక్ జానీ భాష, గంగిరెద్దుల సంఘం నాయకులు చింత వీర్రాజు , మందుల కుల సంఘం నాయకులు పెంద్ర మోషే,తదితరులు పాల్గొన్నారు.

# కోడింగ్ వెబ్ అప్లికేషన్ అభివృద్ధి చేసిన ఎస్ఆర్కెఆర్ కోడింగ్ క్లబ్



**భీమవరం,మేజర్ న్యూస్:** భీమవరం ఎస్ఆర్కెఆర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు నూతనంగా కోడ్ క్వేస్ట్ పేరిట అభివృద్ధి చేసిన కోడింగ్ వెబ్ అప్లికేషన్ను కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు శనివారం ఆవిష్కరణ చేశారు. కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ సెల్ సెమినార్ హాల్లో కోడింగ్ క్లబ్ ఇన్చార్జ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కెడేవిడ్ రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డాక్టర్ జగపతి రాజు మాట్లాడుతూ కూడింగ్లో విద్యార్థుల నైపుణ్యాన్ని ట్రాక్ చేయడానికి మరియు అంచనా వేయడానికి ఈవెబ్ఆప్షన్స్ ఎంతగానో దోదపడతాయన్నారు.దీనిని కోడింగ్ క్లబ్ కిచెందిన విద్యార్థులు బృందం త్రివిలియం కేరి అంబటి సాయి గణేష్,కే సాయి ప్రవీణ్ ,ఆర్ చక్రధర్ రావు, ఎస్ హర్షవర్ధన్, ఆర్ శివరామరాజు,పి సంజయ్,వి రామ్ తేజ్ దీనిని రూపొందించడంలో ప్రత్యేక కృషి చేశారని వారిని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణమరాజు ప్రత్యేకంగా అభినందించారు. డాక్టర్ వి చంద్రశేఖర్,కోడింగ్ క్లబ్ ఇన్చార్జ్ కె డేవిడ్ రాజు ప్రసంగించారు. కోడింగ్ క్లబ్ నూతన అప్లికేషన్లు సుమారు 800 మంది విద్యార్థులురిజిస్టర్ చేసుకొని దాన్ని సేవలు వినియోగించుకుం టున్నారని పేర్కొన్నారు.

# గారపాటి విమల మృతికి సంతాపం

**ఏలూరు,మేజర్ న్యూస్ :** గారపాటి విమల మరణం గ్రామీణ పేదల ఉద్యమానికి తీరనిలోటని, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ అన్నారు. సంఘం జిల్లా అధ్యకార్యదర్శులు ఎం. జీవరత్నం, పి రామకృష్ణ శనివారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా అఖిలభారత ప్రధాన కార్యదర్శి బి వెంకట్ ఢిల్లీ నుండి మాట్లాడుతూ విమల మృతి ప్రజా ఉద్యమాలకు, గ్రామీణ పేదలు ఉద్యమాలకు తీరంలోటన్నారు.విమలమ్మ నమ్మిన సిద్ధాంతం కోసం అంకితభావంతో పనిచేసిన విప్లవ నారి అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కార్మికులను మహిళలను చైతన్యవంతం చేయటం లో కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఆమె మృతికి ప్రగాఢ సంతాపం తెలుపుతూ అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం తరపున నివాళులర్పిస్తున్నామని తెలిపారు.

# కూటమి ప్రభుత్వ చర్యలకు ఆందోళనలు - నిరసనలు



**పాలకొల్లు,మేజర్న్యూస్ :** గతంలో ఏ ప్రభుత్వం అదికారంలో ఉన్న ప్రజలు ,ఉద్యోగస్తులలో వ్యతిరేకత లేదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలలలోనే ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని జోగాడా ఉమా మహేశ్వర రావు అన్నారు, ఎన్నో దుర్మార్గమైన నిర్ణయాలు వలన అటూ ప్రజలు ఇటూ ఉద్యోగస్తులు రోడ్డు పైకి వచ్చి ఆందోళనలు చేయడాలు నిరసనలు చేయడాలు ఎక్కువగా చూస్తున్నాం.. రాష్ట్రంలో పలు చోట్ల జరుగుతున్న సంఘటనలు చూస్తుంటే... ప్రైవేటు ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ సేవలను కూటమి ప్రభుత్వం నిలుపు దల చేయడంతో..

భీమవరం కలెక్టర్ కార్యాలయం వద్ద డయాలసిస్ పేషెంట్లు ఆందోళన చేయడం విధితమే,సమ్మె కాలపు ఒప్పందాలు,తమ వేతనాలు పెంచాలని,రాష్ట్ర ప్రభుత్వం జాయింట్ మీటింగ్ వేసి సమస్యలు చర్చించి పరిష్కరించాలని అంగన్వాడీ కార్యకర్తలు రోడ్డు పైకి వచ్చి నిరసనలు వ్యక్తం చేయడం,అర్హత ఉండి తమకిచ్చే పించన్లు ఏదో లేని పోనీ కారణాలు చెప్పి పించన్లు ఆపేయడంతో దేశంలోనే ఎన్నడూ లేనివిధంగా ఇప్పుడు మన రాష్ట్రంలో పలుచోట్ల ఈ కూటమి ప్రభుత్వంలో దివ్యాంగులు రోడ్డు పైకి వచ్చి నిరసనలు వ్యక్తం చేస్తున్నారు,

ఇలా పలు దుర్మార్గమైన నిర్ణయాలు వలన ఈ కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో పలు చోట్ల అన్ని వర్గాల ప్రజలు ఎన్నో విషయాలపై కూటమి ప్రభుత్వం పై ఆందోళనలు, నిరసనలు చేస్తున్న చంద్రబాబు నాయుడు, నిమ్మకు నీరెత్తినట్లు ఏ మాత్రం పట్టించుకోవడంలేదని ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు,

# 'తెలుగు కథా రత్నాలు'ఆవిష్కరణ



పెనుగొండ, మేజర్ న్యూస్: స్థానిక కవి,కథా రచయిత ఎం.ఆర్.వి. సత్యనారాయణ మూర్తి రచించిన "తెలుగు కథా రత్నాలు" పుస్తకాన్ని కేంద్ర సాహిత్య అకాడమీ తెలుగు సలహా మండలి, సంచాలకులు డాక్టర్ సి.మృణాళిని ఆవిష్కరించారు.శనివారం పెనుగొండ ఎస్.వి. కె.పి. అండ్ డాక్టర్ కె.ఎస్.రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగిన మునిపల్లె రాజు శత జయంతి సదస్సులో ఈ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కె.రామచంద్ర రాజు,నిరంతరం తెలుగు సాహిత్యంలో కృషి చేస్తున్న మూర్తి ఎన్నో పుస్తకాలు రచించడం అభినందనీయమని అన్నారు. కళాశాల అధ్యక్షులు టి.నాగిరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.వి.అప్పా రావు తదితరులు మూర్తిని అభినందించారు.

# బాల్యవివాహాలు ఉజ్వల భవిష్యత్తుకు విఘాతం

**– కైకలూరు జూనియర్ సివిల్ జడ్జ్ ఎం శివకిరణ్**




**ముదినేపల్లి ,మేజర్ న్యూస్ :** బాల్యవివాహాలు ఉజ్వల భవిష్యత్తుకు విఘాతమని కైకలూరు కోర్టు సివిల్ జడ్జి ఎం శివకిరణ్ పేర్కొన్నారు. ముదినేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయసులో వివాహాలు చేసుకున్న ఆడపిల్లలు గర్భందాల్చితే వారికి అనారోగ్య పరిస్థితులు ఏర్పడతాయన్నారు. చదువుకునే దశలోనే నిర్ణిత వయసు రాకుండా వివాహాల జోలికి వెళ్ళవద్దని ఇది వారి ఉజ్వల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావాన్ని సూపుతాయన్నారు. కళాశాలల్లో చదువుకునే విద్యార్థులు ర్యాగింగ్ కు పాల్పడకుండా క్రమశిక్షణతో చదువుకోవాలన్నారు. ఆడపిల్లలు కళాశాలల్లో ఎవరిద్వారానైనా ఒత్తిళ్లకు గురైతే వెంటనే తల్లిదండ్రులకు చెప్పి సమస్య పరిష్కరించుకోవాలన్నారు. వారికి సమస్య క్లిష్టమైతే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు.యుక్త వయసులో ఎక్కువగా చదువుపై ఏకాగ్రత కలిగి ఉండాలన్నారు. యువత మత్తు పదార్థాలకు,మద్యానికి దూరంగా ఉండాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,కళాశాల ప్రిన్సిపాల్ ,సిబ్బంది,ప్యానల్ లాయర్ పి.పవన్ కాంత్. న్యాయవాదులు డీకేవి గంగాధర్ రావు , సిహెచ్ జయప్రకాష్ , ఎం రవికుమార్ , సిహెచ్ శంకరశాస్త్రి , ఎస్సై వివిఎస్ వీరభద్రరావు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# దైనందిన జీవితంలో విద్యుత్, ఎలక్ట్రానిక్స్ అనువర్తనాలుపై కార్యశాల



**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక సెయింట్ థెరెసా మహిళా స్వయంప్రతిపత్తి కళాశాలలోని ఫిజిక్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగం 'దైనందిన జీవితంలో విద్యుత్,ఎలక్ట్రానిక్స్ అనువర్తనాలు ' అనే అంశంపై ఒక కార్యాశాలని నిర్వహించారు. ఏలూరులోని ఇండస్ట్రియల్ ఆటోమేషన్ వర్క్స్ సీనియర్ ఇంజనీర్ శ్రీనివాస రావు ముఖ్య అతిధిగా విచ్చేసి ఏసీ,డీసీ జనరేటర్లు,మోటార్లు,టోరింగ్ సాంకేతికతను గురించి ప్రయోగాత్మకంగా ప్రదర్శించి వివరించారు. ఆయన తనప్రసంగంలో విద్యుత్ప్రవాహం ద్వారా పనిచేసే లైట్లు, ఫ్యాన్లు, టీవీలు,కంప్యూటర్లు,స్మార్ట్ ఫోన్లు, ఇంటర్నెట్, వైద్య పరికరాలు,లాంటి అనేక పరికరాలు విద్యుత్ అనువర్తనాలే అన్నారు. ఈ పరికరాలన్నీ మన జీవితంలో భాగమై ఆధునిక జీవితాన్ని సులభతరం చేసి మానవుని అభివృద్ధికి తోడ్పడుతున్నాయి అన్నారు.ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ మెర్సీ ఆధ్వర్యంలో భౌతిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ కే శ్రీలత, అధ్యాపకులు దీప్తి భార్గవ,పి అనూష, మాధురి రోజ్ లు నిర్వహించారు. నిర్వాహకులను వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ సునీలారాణి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ సిస్టర్ సుశీల,ఇతర అధ్యాపకులు అభినందించారు.

# మహిళ ఆరోగ్యం ద్వారానే ఆరోగ్యకరమైన సమాజం





– రుతుక్రమం పరిశుభ్రతపై మహిళలు అవగాహన కలిగి ఉండాలి

– ప్రముఖ ఐటీ కన్సల్టెంట్ ఆరిమిల్లి కృష్ణ తులసి వెల్లడి

**తణుకు,మేజర్‌న్యూస్ :** తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ సతీమణి, ప్రముఖ ఐటీ కన్సల్టెంట్ (సింగపూర్) ఆరిమిల్లి కృష్ణ తులసి అన్నారు. మహిళ ఆరోగ్యంగా ఉండడం ద్వారానే కుటుంబం తద్వారా సమాజం ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు.తానేటి చారిటబుల్ ట్రస్ట్, హెూప్ ఫర్ లైఫ్ సంయుక్తంగా రుతుక్రమ పరిశుభ్రత, క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం తణుకు శ్రీముళ్ళపూడి వెంకటరాయ మెమోరియల్ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ తులసి మాట్లాడుతూ బాలికల్లో ఏదైనా సమస్య ఎదురైనప్పుడు కనీసం తల్లిదండ్రులతో చొప్పుకోని పరిస్థితిలో ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు.రుతుక్రమం సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండగలంఅనే అంశంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా 9 నుంచి 14 ఏళ్లలోపు బాలికలు తప్పనిసరిగా హెచ్.పీ.వీ వ్యాక్సిన్ వేయించుకునేలా తల్లిదండ్రులు అవగాహన కలిగివుండాలని,సూచించారు అనంతరం హుక్స్ ఫర్ లైఫ్ ఫౌండేషన్ వారి సహకారంతో 400 మంది విద్యార్థులకు శానిటరీ ఫ్యాట్స్ ని పంపిణీ చేశారు. పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.తులసిరాధ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో విజయవాడ మణిపాల్ వైద్యులు డాక్టర్ శ్రీవిద్య,ప్రముఖ సోషల్‌యాక్టివిస్ట్ వి.ఆశాజ్యోతి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగంలో డ్రోన్లు ప్రవేశం వల్ల అభివృద్ధి వేగవంతం



**పెనుమంట్ర, మేజర్ న్యూస్:** వ్యవసాయ రంగంలో డ్రోన్లు ప్రవేశం వల్ల అభివృద్ధి వేగవంతం అవుతుందని మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. శనివారం సాయంత్రం మండలంలోని ఓడూరు గ్రామంలో మండల వ్యవసాయ అధికారిణి బి. దేవి స్వరూప, సిబ్బంది ఆధ్వర్యంలోరాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా 80 శాతం సబ్సిడీపై అందించిన డ్రోన్లను ఎమ్మెల్యే పితాని ఓడూరు,పెనుమంట్ర గ్రామాలలో గల గ్రూపు సభ్యులకు రెండు డ్రోన్ లను అందించారు.మొత్తం డ్రోను ధర 9,80,000 రూపాయలుఉండగా ప్రభుత్వం సబ్సిడీ 7,84,000 రూపాయలు కాగా రైతు చెల్లించవలసినది కేవలం 1,96000రూపాయలకు అందించడం జరిగిందని ఎమ్మెల్యే పితాని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,రైతు నాయకులు నాయకులు, పెద్ద సంఖ్యలో రైతులు వ్యవసాయ సహాయ సంచాలకులు ఎంవి రమేష్ మరియు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన : ఎస్సై క్రాంతి కుమార్



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని దర్భ గూడెంలోని సెయింట్ పీటర్స్ పాఠశాలలో జీలుగుమిల్లి ఎస్ఐ క్రాంత్ కుమార్ విద్యార్థులకు ఫోక్సు చట్టంపై న సైబర్ క్రైమ్ మాదకద్రవ్యాల పైన అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి చట్టాల పైన సమాజంలో జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాల పైన అవగాహన పెంపొందించుకోవడం వలన తమను తాము రక్షించుకునేందుకు అవకాశం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

# జనరల్, గీత కులాలకు రిజర్వ్ చేసిన బార్లు కేటాయింపు

– జిల్లా కలెక్టర్ నాగరాణి లాటరీ తీసి పేర్లు ప్రకటన



**భీమవరం,మేజర్ న్యూస్:** జనరల్ కేటగిరిలో 28 బార్లకు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయగా 15 బార్లకు మాత్రమే 62 దరఖాస్తులను వేయడం జరిగింది.13 బార్లకు ఒక దరఖాస్తు కూడా వేయలేదు. శనివారం నిర్వహించిన బార్ల లాటరీని జనరల్ కేటగిరీలోని 15 బార్లకు, గీత కులాలు, ఉప కులాలకు సంబంధించి మూడు బార్లకు లాటరీ నిర్వహించడం జరిగింది. భీమవరం మున్సిపాలిటీ పరిధిలో నాలుగు, నరసాపురం మున్సిపాలిటీ పరిధిలో రెండు, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ పరిధిలో 4, తణుకు మున్సిపాలిటీ పరిధిలో 3 బార్లకు ఒక దరఖాస్తు కూడా వేయలేదు. భీమవరం మున్సిపాలిటీ పరిధిలో గజిట్ నెంబర్.3 కు పులగం వెంకట సత్యనారాయణ, నెంబర్.6 కు తాగిత వెంకట శివుడు, నెంబర్.7 కు బండారు వినోద్, నరసాపురం మున్సిపాలిటీ పరిధిలో గజిట్ నెంబర్.9 కు మారం శ్రీనివాసరావు,పాలకొల్లు మున్సిపాలిటీ పరిధిలో గజిట్ నెంబర్.11కు రుద్రరాజు సత్యనారాయణ రాజు, నెంబర్.12 కు మేక లక్ష్మీ నాగ సందీప్, నెంబర్.13 కు బోనం సూర్యప్రకాష్, నెంబర్.14 కు అంగర లక్ష్మీ పుష్పలత, నెంబర్.15కు బోనం సూర్యప్రకాష్, నెంబర్.16కు రమేష్ సింగులూరు,తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ పరిధిలో గజిట్ నెంబర్.18 కు ఆలపాటి వీర వెంకట నాగభూషణం,తణుకు మున్సిపాలిటీ పరిధిలో గజిట్ నెంబర్.22కు పువ్వల శ్రీరాం ప్రసాద్, నెంబర్.24 కు అరవ సంపత్, నెంబర్.27 కు రెడ్డి వీర వెంకటరత్నం, నెంబర్.28 కు రామాయణం జగదీశ్వరరావు లను లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేసి బార్లను కేటాయించడం జరిగింది.గీత కులాలు, ఉప కులాలకు సంబంధించి జిల్లాకు మూడు బార్లను కేటాయించగా భీమవరం మున్సిపాలిటీ, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ శెట్టి బలిజ కులస్తులకు, పాలకొల్లు మున్సిపాలిటీ గౌడ కులస్తులకు గతంలో నిర్వహించిన లాటరీ ద్వారా కేటాయించడం జరిగింది. బార్ల కేటాయింపులో భీమవరం మున్సిపాలిటీ గెజిట్ నెంబర్.1కు శెట్టిబలిజ కులస్తులు గుత్తుల సత్యనారాయణ, నెంబర్.2కు గౌడ కులస్తులు మేక కోటేశ్వర సిద్ధాంతి, నంబర్.3 కు శెట్టిబలిజ కులస్తులు గుబ్బల వనజ లను లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేసి బార్లను కేటాయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ అధికారి ప్రభు కుమార్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ లు ప్రసాద్ రెడ్డి, అజయ్ కుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్లు కళ్యాణ్ చక్రవర్తి, బలరామరాజు, ఎం.శ్రీనివాసరావు, రాంబాబు, మణికంఠ రెడ్డి, స్వరాజ్య లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## అల్లు అరవింద్ మాతృమూర్తికి నివాళులు



**పాలకొల్లు,మేజర్‌న్యూస్ :** సినీ నిర్మాత అల్లుఅరవింద్ మాతృమూర్తి స్వర్గీయ అల్లు రామలింగయ్య సతీమణి అల్లు కనకరత్నం మృతికి తులా రామలింగేశ్వరరావు ఆధ్వర్యంలో టాక్సీ స్టాండ్ సెంటర్లో అల్లు రామలింగ విగ్రహం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా తులా రామలింగేశ్వరరావు మాట్లాడుతూ కనక రత్నం గృహిణిగా అందరికీ ఆదర్శప్రాయంఅన్నారు,కుటుంబాన్ని ఎంతో చక్కగా తీర్చిదిద్ది ఉన్నత విలువలతో కుటుంబాన్నిచూశారని అన్నారు, శిడగం సురేంద్ర, విన్నకోట గోపి,చేబ్రోలు కృష్ణమోహన్,మద్దాల గణేష్,ముచ్చర్ల రమేష్,సాంబ, కోట్ల నవీన్,పోకల శివ, శ్రీను,చిన్న, కొలుసు దుర్గాప్రసాద్ తదితరులు ఉన్నారు.

## యన్ కే మాస్టారుకి గిడుగు అవార్డు



**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** యాభై సంవత్సరాలుగా కవిగా, రచయితగా, నలభై సంవత్సరాలు గా జర్నలిస్ట్‌గా రెండు రంగాల్లో సేవలు అందించి, పలు అవార్డ్స్ పొందిన విశ్రాంత ప్రధానోపా ధ్యాయులు యన్. కే.నాగేశ్వరరావుకు తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా గిడుగు అవార్డు లభించింది. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా తెలంగాణాకు చెందిన కవి పత్రిక సంస్థ ఈ అవార్డు నాగేశ్వరరావు మాస్టారుకి అందించింది.గతంలో గిడుగు అవార్డు ను పెనుగొండ త్యాగరాజు గాన సభ అధ్యక్షులు, ప్రముఖ సంగీత కర్తజీవీఎస్ సుబ్రహ్మణ్యం నుండి పొందారు.తన సాహితీ జీవితంలో ప్రభుత్వ ఉగాది పురస్కారం తోపాటు గురజాడ,శ్రీ శ్రీ, చిలకమర్తి, పడాల, మథర్ థెరిస్సా, గురుబ్రహ్మ, పానుగంటి తదితర అవార్డ్స్ పొందిన నాగేశ్వరరావు మాష్టారు ని స్థానిక సాహితీ,కళా, విద్యా, రాజకీయ ప్రముఖులు పలువురు అభినందనలు తెలిపారు.

## లెక్చరర్‌లను నియమించాలి : డిఇఓకు పిడిఎస్ఓ వినతి



**ఏలూరు,మేజర్ న్యూస్:** నగరంలో రామ కోటి సమీపంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్లస్ లోని ఇంటర్ విద్యార్థులకు జువాలజీ లెక్చరర్ ను,పెదవేగిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్లస్ లో కామర్స్ లెక్చరర్ ను నియమించాల్సిందిగా కోరుతూ పిడిఎస్ఓ ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) ఎం.వెంకట లక్ష్మమ్మకి వినతిపత్రం అందజేశారు.ఆదిశగా చర్యలు తీసుకుంటామని డిఇఓ తెలిపారన్నారు. రెండు సంవత్సరాల క్రితం ప్రారంభించిన హై స్కూల్ ప్లస్ లలో ఏలూరు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్లస్,పెదవేగిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్లస్లు ఉన్నాయి. విద్యార్థులు జువాలజీ సబ్జెక్టుకు, కామర్స్ సబ్జెక్టుకు లెక్చరర్ లేక, తరగతులు జరగక ఇబ్బంది పడుతున్నారు, వారు ఈ కారణంగా విద్యా సంవత్సరాన్ని కోల్పోయే అవకాశం ఉంది. జువాలజీ లెక్చరర్‌ను నియమించాలని, అలాగే రామ కోటి సమీపంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్లస్‌లో సీఈసీ,హెచ్ఈసి గ్రూపులను ప్రవేశపెట్టి, అందుకు అవసరమైన తరగతి గదులను కేటాయించాలని పీడీఎస్ఓ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ఓ రాష్ట్ర కోశాధికారి ఎల్.భాను,పిడిఎస్ఓ పట్టణ కమిటీ సభ్యులు అఖిల్, నిఖిల్, హేమ, తదితరులు పాల్గొన్నారు.


# మాతా శిశు మరణాలు జరగకుండా చూడాలి



– వైద్యులు అత్యంత అప్రమత్తతో చికిత్సలు చేయాలి : జిల్లా కలెక్టర్

భీమవరం,మేజర్ న్యూస్ : జిల్లా కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో శనివారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మాతృ,శిశు మరణాలపై సంబంధిత కమిటీ సభ్యులు, బాధిత కుటుంబాల సమక్షంలో వైద్య సిబ్బందితో సమీక్షించడం జరిగింది.జిల్లాలో ఈ సంవత్సరం జూలై నెలాఖరు వరకు ఆసుపత్రులలో రెండు మాతృ మరణాలు, నాలుగు శిశుమరణాలు నమోదుపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తల్లి చనిపోతే పిల్లలు కుటుంబ సభ్యులు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని ప్రసూతి వైద్యులు నిరంతరం గుర్తుంచు కోవాలన్నారు. ఏ తల్లి కూడా బిడ్డకు జన్మనిచ్చి చనిపోకూడదని, జన్మించిన ప్రతి బిడ్డ ఆరోగ్యవంతంగా పెరిగేందుకు వైద్యులు కృషి ఎంత అవసరమన్నారు. ప్రభుత్వం కోట్లాది రూపాయలతో ఆసుపత్రులలో అనేక మనకు మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని, డాక్టర్లను, వైద్య సిబ్బందిని నియమిస్తుందని వైద్యులు గర్భిణీ స్త్రీలకు రోగులకు సేవాభావంతో ఉన్నతమైన వైద్య సేవలు అందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.గీతాబాయి,డి సి హెచ్ ఎస్ పి.సూర్యనారాయణ, జిల్లా ఇమ్యూ నైజేషన్ అధికారి డి.దేవసుధాలక్ష్మి, ఐసిడిఎస్ పిడి డి.లక్ష్మి, ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డా.కీర్తి కిరణ్, డిప్యూటీ డిఎంహెచ్వో వి.ప్రసాదరావు, డిపిఎమ్ఓ సిహెచ్ ధనలక్ష్మి, డి పి హెచ్ ఎన్ ఓ వెంకటరత్నం, పిల్లల వైద్యనిపుణులు డాక్టర్.ప్రవీణ్, గైనకాలజిస్ట్ డాక్టర్ మాధవి కళ్యాణి, డాక్టర్ పద్మజ, పిహెచ్సి వైద్యులు, కమిటీ సభ్యులు, ప్రైవేట్ డాక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రదానోపాధ్యాయులు బేతాళ సుదర్శనం ఉద్యోగ విరమణ



**,మేజర్ న్యూస్ :** బేతాళ సుదర్శనం 36 సంవత్సరాల సర్వీసు పూర్తిచేసుకుని ఎంపీయుపి స్కూల్ శ్రీరాంనగర్ ఏలూరు రూరల్ మండలం పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా శనివారం పదవీ విరమణ చేశారు. సామాజిక,బహుజన, ఉద్యోగ సంఘ నాయకుడిగా,బౌద్ధ దర్మ ప్రచార కర్తగా,ఉద్యమకారుడుగా తెలుగు రాష్ట్రాల్లో పేరు ప్రఖ్యాతలు సాధించిన బేతాళ సుదర్శనంను పలువురు అభినందించి సత్కరించారు. కాగా శ్రీరామ్ నగర్ పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, ఈడా చైర్మన్ పెద్ద బోయిన శివప్రసాద్, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి,రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు,టిడిపి నగర అధ్యక్షులు చొడే వెంకటరత్నం,ఫోర్త్ డివిజన్ ఇన్చార్జి రేవుల గడ్డ లాలా లజపతిరాయ్ ,ఏలూరు ఎంఈఓ అల్లూరి రవి ప్రకాష్,ఎంఈఓ వెంప అరుణ్ కుమార్,హెడ్మాస్టర్లు రోజ్లీన్,తోట ఎడ్వర్డ్, వెంకటేశ్వర్లు అనేక మంది సామాజిక ఉద్యమకారులు,ఇతర ప్రముఖులు హాజరయ్యారు.వారంతా బేతాళ సుదర్శనం, ఉద్యోగంలో వారి సేవలను,సామాజిక ఉద్యమాన్ని అభినందిస్తూ ఘన సన్మానాలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది సన్మాన పత్రంతో పాటు ఘనంగా బేతాళ సుదర్శనం తో పాటు సతీమణి మహమ్మద్ సబిహా సుల్తానాను సన్మానించారు.

# అవినీతిరహిత సమాజ స్థాపనే కూటమి ప్రభుత్వం ధ్యేయం



**ఇరగవరం,మేజర్ న్యూస్ :** అవినీతిరహిత సమాజ స్థాపనే కూటమి ప్రభుత్వం ధ్యేయమని కంతేరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు ఘంటా శ్రీనివాసరావు అన్నారు. శనివారం కత్తవపాడు సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జగన్ ప్రభుత్వంలో నాయకులు చేతివాటం చూపిస్తూ నకిలీ వికలాంగ ధ్రువీకరణ పత్రాలతో పెన్షన్ మంజూరు చేసారన్నారు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత సర్వే నిర్వహించగా నకిలీలు బయట పడ్డాయన్నారు. అనర్హుల పెన్షన్ రద్దయితే అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. ప్రతి పథకాన్ని అవినీతి రహితంగా రూపొందించారాని దీనిని ఓర్వలేక గత ప్రభుత్వం నాయకులు విమర్శిస్తున్నారని అన్నారు. చంద్రబాబు ప్రభుత్వం మరో 20 సంవత్సరాలు అధికారంలో ఉంటుంటారని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ గ్రామధ్యక్షులు గంటా శ్రీను(కేబుల్ శ్రీను), గంటా పండు,ఈతకోట రమేష్, విఆర్ఏ విజయకుమారి, సచివాలయ కార్యదర్శి, పంచాయతీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రెండవ తరగతి పౌరులుగా పరిగణించబడుతున్న మహిళలు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** అఖిలభారత ప్రజాతంత్ర మహిళాసంఘం (ఐద్వా) రెండవ జిల్లామహాసభలు స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా సీనియర్ నాయకురాలు ఎం.వరలక్ష్మి జెండావిష్కరణ చేశారు. అనంతరం మహాసభకు అధ్యక్షవర్గంగా పి.హైమావతి,ఎన్ పద్మాంజలి,ఎన్.నిర్మల అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. ముందుగా జిల్లా సీనియర్ నాయకురాలు జి.విమలకి సంతాపం తెలియజేస్తూ నివాళులర్పించారు. అనంతరం మహాసభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి రమాదేవి సహాయకార్యదర్శి శ్రీదేవి మాట్లాడుతూ మహిళలన్నింట్లో ముందుకు రాణిస్తున్నారు కానీ రెండవ తరగతి మహిళగానే పరిగణించబడుతున్నారు జిల్లా కార్యదర్శి ఏ.శ్యామల రాణి మూడు సంవత్సరాల కార్య క్రమాలు, నిర్మాణ నివేదికను ప్రవేశపెట్టారు.

మహాసభలకు సంఘీభావంగా సిఐటియు జిల్లా సహాయకార్యదర్శి మోడియం నాగమణి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ శుభాకాంక్షలు తెలియజేస్తూ మహిళా సమస్యలపై రోజురోజుకు పెరుగుతున్న దాడులను ఈ సభలలో చర్చించి సమస్యలు పరిష్కారానికి నిలబడే మహిళాసంఘానికి శుభాకాంక్షలు తెలియజేశారు మహిళలు ఉపాధికి అంగన్వాడీ,ఆసా, మధ్యాహ్న భోజనం తదితర రంగాలలో పెద్ద సంఖ్యలో పనిచేస్తున్నారని కే గాయత్రి, బి సుధారాణి ,ఏసు మని కే రామలక్ష్మి, ఎం.శ్రీదేవి తదితరులు పాల్గొని మాట్లాడారు ఈ మహాసభకు జిల్లాలోని వివిధ మండలాల నుండి పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## వినాయక చవితి మహోత్సవంలో పాల్గొన్న వైసిపి నేత మామిళ్ళపల్లి



ఏలూరు,మేజర్ న్యూస్ : వినాయక చవితి మహోత్సవం సందర్భంగా తంగెళ్ళమూడి వంతెన నెరుసు కాంప్లెక్స్ వద్ద గల వినాయక మండపం కమిటీ వారి ఆహ్వానం మేరకు వినాయకుని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఏలూరు నియోజకవర్గ ఇంచార్జ్ మామిళ్ళపల్లి జయ ప్రకాష్ (జెపి),ఆయన వెంట రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి తుమరాడ స్రవంతి,జిల్లా బీసీ ప్రధాన కార్యదర్శి కొల్లిపాక సురేష్, స్థానిక నాయకులు చిట్టి బొమ్మ రామకృష్ణ,వెలివెల పండు, సాగు రాజు, కాగితాల వెంకన్న, చిట్టిబొమ్మ రాంబాబు,చిట్టిబొమ్మ గణేష్, నగర నాయకులు పాల్గొన్నారు.

## 2న బుట్టాయిగూడెం మండల పరిషత్ సమావేశం

**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** వచ్చేనెల రెండవ తేదీన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జ్యోతి తెలిపారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ రెండవ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని తెలిపారు. అధికారులు తప్పక రావాలని కిందిస్థాయి సిబ్బందిని పంపించవద్దని అన్నారు.

## వివి నగర్ వినాయక చవితి ఉత్సవంలో ఎమ్మెల్యే బడేటి చంటి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక 50వ డివిజన్ వివి నగర్ నందు వినాయక చవితి సందర్భంగా అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) .ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి ఈడ చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, టిడిపి నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం, సెక్రటరీ రెడ్డి నాగరాజు, నగర కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ అమరావతి అశోక్,మాజీ ఎంసీ చైర్మన్ మంచం మైబాబు,కమిటీ సభ్యులు యార్లగడ్డ సత్తిబాబు, చెప్పన రవికిరణ్, ఆబోతుల గణపతి, పూర్ణాన గోవింద్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంటి పరీక్షలు



**కొయ్యలగూడెం, రూరల్ మేజర్ న్యూస్ :** జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా సీతంపేట బిసి బాలికల సంక్షేమ పాఠశాల నందు విద్యార్థినులకు కొయ్యలగూడెం నేత్ర వైద్యుడు సి హెచ్ చక్రవర్తి కంటి పరీక్షలు నిర్వహించారు. మొత్తం 264 మందికి పరీక్షలు చేయగా 17 మంది దృష్టి లోపం ఉన్నట్లు గుర్తించి కళ్ల జోళ్లకు ఏలూరు అందత్వ సంస్థకు సమాచారం పంపడమైనది. ఈ సందర్భంగా బయ్యనగూడెం పి హెచ్ సి ఆరోగ్య విస్తరణ అధికారి ఎల్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సరైన పోషకాహారం, ఆకు కూరలు, క్యారట్, బీట్రూట్, కరివేపాకు, మునగాకు బాగా తీసుకోవటం వల్ల దృష్టి లోపాలు రావని,కంటి చూపు ఆరోగ్యం గా ఉంటుందని, లేకపోతే దగ్గర చూపు, దూరపు చూపు కనిపించవని తెలిపారు.కంటి ఆరోగ్యం –తీసుకోవలసిన జాగ్రత్తల పై అవగాహన కల్గించడమైనది. ఈ కార్యక్రమంలో బిసి బాలికల సంక్షేమ పాఠశాల ప్రిన్సిపాల్ కె జ్యోతి, సూపెర్వైజర్ బాషా, హాస్టల్ వార్డెన్ కె లక్ష్మి దుర్గ, స్టాఫ్ నర్స్ బి రజిని, ఏమ్ ఎల్ హెచ్ పి చైతన్య,ఏ ఎన్ ఏమ్ పి ఉమ,ఆశ కోమలి తదితరులుపాల్గొన్నారు.

# జిల్లా సుస్థిర అభివృద్ధి లక్ష్య సాధనకు సమిష్టిగా కృషి





– అధికారులకు జిల్లా కలెక్టర్ నాగరాణి ఆదేశం

**భీమవరం,మేజర్‌న్యూస్ :** భీమవరం ఎంపీడీవో కార్యాలయంలో జిల్లా పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో "పంచాయతీ అడ్వాన్స్‌మెంట్ ఇండెక్స్ వెర్షన్ 2.0 పై (పిఎఐ 2.0) నిర్వహించిన ఒక రోజు వర్క్‌షాప్" కు శనివారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథిగా పాల్గొని సంబంధిత శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేశారు.జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మానవాభివృద్ధికి 193 దేశాలు కూడుకొని ఒక సూచికను రూపొందించడం జరిగిందన్నారు.

ప్రపంచ వ్యాప్తంగా ఆధునిక దేశాలలో కొన్ని అంశాల్లో అభివృద్ధి చెందినప్పటికీ, భారతదేశ ఆర్థికంగా మూడో స్థానంలో ఉందని తెలిపారు. సూపర్ పవర్‌గా ఎదగాలంటే లక్ష్యాలను సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పేదరికం కారణంగా ఆకలి, స్త్రీ పురుష సమానత్వం, అందరికీ ప్రాథమిక విద్య, వైద్యం, తదితర అంశాలలో బేసిక్ లక్ష్యాలను పెట్టుకొని లక్ష్యసాధనకు ముందుకు వెళ్లాలన్నారు. ఫేస్‌బుక్ పోస్ట్, ఖచ్చితమైన డేటా సేకరణ, పిఎఐ పోర్టల్ వాడకం, అన్ని స్థాయిలలోని భాగస్వామ్యుల సామర్థ్య నిర్మాణం ద్వారా స్థానిక పాలనను మెరుగుపరచడంపై దృష్టి సాధించడం జరుగుతుందన్నారు. డేటా ఆధారిత పాలనను ప్రోత్సహించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల పారదర్శక, జవాబుదారీతనం, సమగ్ర అభివృద్ధికోసం ఖచ్చితమైన, నమ్మదగిన డేటాను ఉపయోగించడం జరుగుతుందన్నారు. వర్క్ షాప్‌లో జిల్లా పంచాయతీ అధికారి రామనాథ్ రెడ్డి, డ్వామా పి.డి కే సిహెచ్ అప్పారావు, హౌసింగ్ పీడీ జి.పిచ్చయ్య, ఐసిడిఎస్ పిడి డి.శ్రీలక్ష్మి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి, జిల్లా పరిషత్ సూపరింటెండెంట్ జాన్సన్, వివిధశాఖల జిల్లా అధికారులు,ఎంపీడీవోలు,జడ్పిటిసిలు,డిప్యూటీ ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

– సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ వహించాలి : జిల్లా కలెక్టర్



**భీమవరం,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో శనివారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన వివిధ రెవెన్యూ అంశాలపై జిల్లాలోని డివిజన్, మండల స్థాయి రెవిన్యూ అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రీ సర్వే,22 ఏ,అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, పి జి ఆర్ ఎస్ ఫిర్యాదులు, రైస్ కార్డులు,క్యాస్ట్ వెరిఫికేషన్, కోర్టు కేసులు అంశాలపై జిల్లాలోని ఆర్డీవోలు,తహసిల్దారులు మండల సర్వేలతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు పేజ్– 1లో పెండింగ్ లో ఉన్న గ్రామాల రీ సర్వే సెప్టెంబర్ 10లోపు,పేజ్– 2లో 27 గ్రామాలలో రీ సర్వే సెప్టెంబర్ 30 తేదీ లోపు,పేజ్– 3లో 72 గ్రామాలలో ప్రభుత్వ భూముల సర్వే షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. 22ఎ లోని వాస్తవ కేసులను సత్వరమే పరిష్కరించాలన్నారు.రెవెన్యూ శాఖకు సంబంధించిన పిజిఆర్ఎస్ ఫిర్యాదులకు నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ కాకపోతే దీనికి కారణాలను విశ్లేషించడంతోపాటు, ఆధార్ సీడింగ్ అప్డేట్ కానీ వారికి అప్డేట్ చేసి వారి ఖాతాలలో నగదు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. క్యాస్ట్ వెరిఫికేషన్ పెండింగ్ కేసులను సత్వరమే పూర్తి చేయాలి అన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఇన్చార్జి డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, భీమవరం, నరసాపురం, తాడేపల్లిగూడెం ఆర్డీవోలు కే ప్రవీణ్ కుమార్ రెడ్డి, దాసిరాజు, కతీబ్ కౌసర్ భానో, జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దారులు, డిప్యూటీ తహసిల్దారులు, తదితరులు పాల్గొన్నారు.

## దేవస్థాన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్యే బడేటి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** పత్తేబాధ శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానం ,శ్రీ చౌడేశ్వరి రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నియోజకవర్గ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి). ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి,ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్,టిడిపి నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం,సెక్రటరీ రెడ్డి నాగరాజు,క్లస్టర్ ఇంచార్జ్ నాయుడు సోము శారద,ఆలయ కమిటీ చైర్మన్లు పృద్వి సత్యనారాయణమూర్తి, మరక శివయ్య, నూతన ధర్మకర్తల మండలి సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ఏ ఒక్కరికి ఫించన్ తొలగించం

రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీకి రంగం సిద్ధం : ఎమ్మెల్యే చింతమనేని



**పెదవేగి,మేజర్ న్యూస్:** అర్హులైన ఏ ఒక్కరికి ఫించన్ తొలగించబడదు – కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది అని ఎమ్మెల్యే ప్రభాకర్ అన్నారు. దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రభాకర్ మాతృమూర్తి స్వర్గీయ చింతమనేని వెంకటసుబ్బమ్మ వర్ధంతి సందర్భంగా తన మాతృమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో వచ్చిన వినతిలో భాగంగా ఏలూరు రూరల్ మండలం చాటపర్రు, తిమ్మారావు గూడెంలోని డప్పు కళాకారులకు జీవనోపాధికి అండగా ఉంటూ తీన్మార్ డప్పులను అందించారు. దుగ్గిరాల లోని క్యాంపు కార్యాలయంలో శనివారం ఉదయం పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల వినతులు ఎమ్మెల్యే స్వీకరించి సత్వరమే వాటిని పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రేషన్ పంపిణీ విధానంలో కొత్తగా చేపట్టిన స్మార్ట్ కార్డుల పంపిణీ ప్రక్రియను దెందులూరు నియోజకవర్గంలో త్వరలో చేపట్టడానికి రంగం సిద్ధం చేశామని, అదేవిధంగా పింఛన్లు తొలగింపు పై ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హులైన ఏ ఒక్కరికి పింఛన్లు తొలగించి కూటమి ప్రభుత్వం అన్యాయం చేయదని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.త్వరలోనే దెందులూరు నియోజకవర్గంలోని అర్హులైన పేదలకు సొంత ఇంటికలను సహకారం చేసే విధంగా ఉచితంగా ఇంటి స్థలాలను మంజూరు చేయడానికి చర్యలు చేపట్టామని నియోజక వర్గంలోని ప్రతి పేద కుటుంబానికి కూడా తాను ప్రభుత్వ పరంగాను, వ్యక్తి గతంగాను అన్ని విధాల ఎల్లప్పుడు అండగా ఉంటానని ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు ,కూటమి నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చింతమనేని మాతృమూర్తి ప్రిస్కిల్లాకు నివాళులు



**పెదవేగి,మేజర్ న్యూస్:** తన మాతృమూర్తి స్వర్గీయ చింతమనేని ప్రిస్కిల్లా (వెంకట సుబ్బమ్మ) వర్ధంతి సందర్భంగా పెదవేగి మండలం దుగ్గిరాలలోని వారి సమాధి వద్ద పుష్పగుచ్చాలతో అలంకరించి దీపాలను వెలిగించి నివాళులర్పించిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్. ఎమ్మెల్యేతో పాటు దెందులూరు నియోజకవర్గంలోని పలువురు టిడిపి,కూటమి నాయకులు చింతమనేని ప్రిస్కిల్లాకు నివాళులు అర్పించారు.

## ఘనంగా కొత్తపల్లి జన్మదిన వేడుకలు



**నరసాపురం, మేజర్ న్యూస్ :** మున్సిపల్ వైస్ చైర్మన్, కొత్తపల్లి సుబ్బారాయుడు తనయుడు కొత్తపల్లి నాని పుట్టినరోజు వేడుక శనివారం అభిమానులు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని నరసాపురం పట్టణం, నర్సాపురం రూరల్, మొగల్తూరు మండలాల్లో పలుచోట్ల అభిమానులు కేకు కటింగులు చేశారు. పట్టణంలోని ఆయన నివాసంలో పుట్టినరోజు సందర్భంగా పార్టీలకతీతంగా అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది పుష్ప గుచ్చాలు లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నరసాపురం నియోజకవర్గం ప్రెస్ క్లబ్ కార్యదర్శి వి ఏ కుమార్ పుష్పగుచ్ఛం అందించి, పట్టణంలోని పలు సమస్యలపై కౌన్సిల్ సమావేశంలో మీరు మాట్లాడుతున్న తీరు, ప్రజల పక్షాన మీ వాదనలు అభివృద్ధికి దోహదపడతాయని కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## చేతివృత్తిదారుల ధర్నా వాయిదా

**ఏలూరు,మేజర్ న్యూస్:** సెప్టెంబర్ ఒకటవ తేదీ న చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం వద్ద ధర్నాను నిర్వహిస్తున్నట్లు ముందుగా తెలియజేశా ము అనివార్య కారణాలవల్ల ధర్నా కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్టు సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ పిచ్చుక ఆదిశేషు కో కన్వీనర్ ఆ గొల్ల వెంకట కృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు ఎప్పుడు నిర్వహించేది తెలియజేస్తామన్నారు.

## రాచన్నగూడెంలో ఘనంగా వినాయక చతుర్థి వేడుకలు





**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** మండలం రాచన్నగూడెం ఆర్ అండ్ ఆర్ కాలనీలో వినాయక చతుర్థి సందర్భంగా శ్రీ సిద్ధి వినాయక మండపం వద్ద గ్రామస్తుల సహాయంతో అన్న సమారాధన కార్యక్రమం ఆలయ కమిటీ వారి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలు ఐదు రోజులు జరుగుతాయని శనివారంతో నాలుగువా రోజు అఖండ అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు.

శ్రీ సిద్ధి వినాయకుని కృపా కటాక్షాలు తమపై కలిగి గ్రామంలోని ప్రజలు ఆయురారోగ్యాలతో ధన ధాన్యాలతో సుఖ శాంతులతో ఉండాలని స్వామివారిని కోరుకున్నారు.ఈ అన్నదాన కార్యక్రమంలో గ్రామ పెద్దలు,ఆలయ కమిటీ వారు,మహిళలు, చిన్నారులు భక్తులు,గ్రామస్తులు పాల్గొన్నారు.